

పెగడపల్లి : పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మాజీ మంత్రి ఈశ్వర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

**పెగడపల్లి ఒక ప్రస్థానం పుస్తకం ఆవిష్కరణ**

పెగడపల్లి, జూన్ 12 : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమని మండల బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం పెగడపల్లి మండల కేంద్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు జీవిత చరిత్రకు సంబంధించి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు నూతి మల్లన్న రచించిన ఒక ప్రస్థానం పుస్తకాన్ని మండల బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభ్యుదయ బావాలున్న కొప్పుల ఈశ్వర్ సింగరేని సంస్థలో కోల్ కట్టర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, రాష్ట్ర మంత్రి వరకు అంచెలంచెలుగా ఎదిగారన్నారు. ప్రజా సమస్యల కోసం పోరాడే వ్యక్తిగా పేరు సంపాదించుకున్న ఈశ్వర్ 6సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన ఘనతను సాధించినట్లు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోళి శోభా-సురేందర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్ష, కార్యదర్శులు లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, మండల నాయకులు గంగాధర్, రాజేశ్వర్‌రావు, నరేందర్‌రెడ్డి, కరుణాకర్ రావు, రాజిరెడ్డి, ఆనందం, స్వామి, భాస్కర్‌రెడ్డి, తిరుపతినాయక్, మోహన్‌రెడ్డి, తిరుపతి, సత్యనారాయణరెడ్డి, లోకేశ్ యాదవ్, రవి, శంకరయ్య, కనకయ్య, శ్రీనివాస్, చందు, అజయ్, మల్లేశం, సత్తయ్య, మహేందర్, లక్ష్మణ్, ప్రభాకర్, సత్యనారాయణరావు, లచ్చయ్య ఉన్నారు.

**కొప్పుల జీవితం ఆదర్శం**

వెల్గటూర్, జూన్ 12 : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జీవితం ఆదర్శమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చల్లూరి రాంచందర్‌గౌడ అన్నారు. కొప్పుల ఈశ్వర్ జీవిత చరిత్రను నూతి మల్లయ్య 'ఒక ప్రస్థానం' అనే పుస్తకాన్ని రచించారు. కాగా, వెల్గటూర్ మండలాధ్యక్షుడు చల్లూరి రాంచందర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జుపాక కుమార్, ఉపాధ్యక్షుడు గుండ జగదీశ్వర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు రంగు తిరుపతిగౌడ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు కొప్పుల సురేశ్, మాజీ సర్పంచ్‌లు చల్లూరి రూపరాణి, అనుమాల తిరుపతి, యువ నాయకులు పెద్దూరి భరత్, నాయకులు బందెల రాజయ్య, కనపర్తి సుధాకర్‌రావు, బాలసాని సత్యం, మేర్గు అశోక్, మహేశ్, మొత్కూరి శేఖర్, పల్లెర్ల సతీశ్, మహిళా నాయకురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.



వెల్గటూర్ : 'ఒక ప్రస్థానం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

## కొండగట్టు విద్యుత్ సబ్ స్టేషన్ 5 ఎంవీఏకు అప్‌గ్రేడ్

మల్యాల, జూన్ 12 : మండలంలోని కొండగట్టు దిగువన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని నూతనంగా 5 ఎంవీఏ కెపాసిటీకి అప్‌గ్రేడ్ చేస్తూ గురువారం విద్యుత్ శాఖ అధికారులు అప్‌గ్రేడ్ చేశారు. ఈ నేపథ్యంలోనే ఎస్ఈఈ సాలీయానాయక్ సబ్ స్టేషన్‌ను నూతనంగా చార్జ్ (ప్రారంభం) చేయడంతో కొండగట్టు అంజన్న ఆలయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకుండా సరఫరా చేసే అవకాశం ఏర్పడిందన్నారు. ఏడీఈఈ మహేంధర్, ఏఈఈలు దయానంద్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

మల్లాపూర్, జూన్ 12: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఇంటర్మీడియట్ బోర్డు రాష్ట్ర పరిశీలకుడు వెంకటేశ్వర్లు, డీఐఈవో నారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్లు పెంచెలా అధ్యాపకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Wanted Female Accountants, Qul: B.Com(Accounts), Exp: 2 Yrs in Tally Software, Job Location Karimnagar, Salary: 12K-15K per Month, Negotiable, Interested candidates can send resume: 8977919477 (Whatsup), email: anilcholleti.ca@gmail.com.
NTK-350007

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

### కొండగట్టులో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మల్యాల, జూన్ 12 : జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ముత్యంపేట గ్రామశివారులో గల టేకువనం ప్రక్కన 50 ఏండ్ల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు మల్యాల పోలీసులు గురువారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతి చెందిన వ్యక్తి శరీరంపై తెలుపు రంగు చొక్కాతో పాటూ లుంగీ మాత్రమే ఉందని, మృతుడు వివరాలు తెలిసిన వారు మల్యాల పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

### విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

కథలాపూర్, జూన్ 12 : విద్యా హక్కు చట్టం పక్కాగా అమలు చేయాలని ఎంఈవో శ్రీనివాస్‌కు బీఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం వినతిపత్రం ఇచ్చారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో నిబంధనల ప్రకారం.. 25 శాతం సీట్లు ఉచితంగా విద్యార్థులకు కేటాయించాలన్నారు. పుస్తకాలు, యూనిఫామ్‌లు ప్రైవేట్ పాఠశాలలు సూచించిన దుకాణాల్లో కొనుగోలు చేయాలని ఒత్తిడి తేవద్దన్నారు. బీఎస్ఎఫ్ఐ జిల్లా ఇన్‌చార్జి నల్ల వర్ధన్, నాయకులు పాల్గొన్నారు.

# పాఠకులకు పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

**ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



మెట్‌పల్లి : పాఠకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి, జూన్ 12 : పాఠకులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని గ్రంథాలయం విభాగం అధికారులను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ఆదేశించారు. గురువారం మెట్‌పల్లి పట్టణంలోని గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠకులతో మాట్లాడారు. సౌకర్యాలను పరిశీలించారు. అదే విధంగా పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వివరించగా, పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఉద్యోగార్థులు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు ఆకుల ప్రవీణ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

**శ్మశాన వాటికలో మౌలిక వసతులపై దృష్టి పెట్టాలి**

మారుతీనగర్, జూన్ 12 : పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో మౌలిక వసతులపై దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్‌కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. గురువారం మున్సిపల్ అధికారులతో కలిసి హిందూ శ్మశాన వాటికను సందర్శించి, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిదులున్నారు.

**బాధిత కుటుంబానికి కోరుట్ల ఎమ్మెల్యే పరామర్శ**

కోరుట్ల, జూన్ 12: పట్టణంలోని శ్రీనివాస రోడ్డు కాలనీకి చెందిన జాల హరీశ్ యువకుడు బుధవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పరామర్శించారు. హరీశ్ మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఫహీం, నాయకులు గంగాధర్, బాబా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిషారానికే రెవెన్యూ సదస్సులు

**అదనపు కలెక్టర బీఎస్ లత**



పాఠశాలను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

సారంగాపూర్, జూన్ 12: భూ సమస్యల పరిషారానికే భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర బీఎస్ లత సూచించారు. గురువారం మండలంలోని అర్పల్లి, బీర్‌పూర్ మండలంలోని చర్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులను బీఎస్ లత సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ తహసీల్దార్లు వహిదొద్దిన్, సుజాత, ఆర్ఐలు వెంకటేశ్, రాహుల్, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, మాజీ ప్రజాప్రతినిధులు కొండ శ్రీలత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**కస్తూర్బా, ఎస్సీ హాస్టల్స్ తనిఖీ**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఎస్సీ హాస్టల్‌ను జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆకస్మికంగా తనికీలు చేశారు. పాఠశాలలు, హాస్టల్స్ గురువారం నుంచి ప్రారంభం కావడంతో మొదటి రోజు మండల కేంద్రంలోని కస్తూర్బా, ఎస్సీ హాస్టల్స్ తనిఖీ చేసి, వివరాలు తెలుసుకున్నారు. ఎంపీడీవో చౌడారపు గంగాధర్, హాస్టల్ వార్డెన్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన ఉండాలి : ఎస్పీ

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 12 : ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు అవగాహన ఉండాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. రోడ్డు భద్రతపై పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన పోలీస్ పాఠశాల, యువత కోసం రోడ్డు భద్రత కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పిస్తే రేపటి సమాజం మరింత భద్రమవుతుందన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖీ సమావేశాలు నిర్వహించి వారికి ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, సురక్షిత ప్రయాణ పద్ధతులపై అవగాహన కల్పిస్తామన్నారు. పట్టణంలో కొత్త బస్టాండ్, పలు రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ సిగ్నల్స్‌పై విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, రఫీక్‌ఖాన్, మల్లేశం పాల్గొన్నారు.

## దవాఖానలో మహిళ మృతి : కుటుంబసభ్యుల ఆందోళన

జగిత్యాల అర్బన్, జూన్ 12 : దవాఖానలో సరైన చికిత్స అందించకపోవడంతోనే మహిళ మృతి చెందిందని ఆరోపిస్తూ మృతురాలి బంధువులు దవాఖాన ఎదుట మృత దేహంతో బైఠాయించి ఆందోళన చేశారు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. సారంగాపూర్ మండలం పోచంపేటకు చెందిన ఐత రాజవ్వకు సంతానం లేకపోవడంతో జిల్లా కేంద్రంలోని పల్లవి దవాఖానకు వచ్చారు. రాజవ్వను ఆసుపత్రి వైద్యురాలు పద్మిని పరీక్షించి గర్భసంచికి చికిత్స చేయాలని తెలిపిందని, ఆమె సూచన మేరకు రాజవ్వ దవాఖానలో చేరి ఆపరేషన్ చేయించుకుందని, కాగా, ఆపరేషన్ సమయంలో వైద్యురాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రాజవ్వ మృతి చెందిందని, చికిత్స సమయంలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబీకులు, బంధువులు మృతదేహంతో ఆందోళనకు దిగారు.

## మెగా పీటీఎంకు హాజరైన జిల్లా విద్యాధికారి

జగిత్యాల టౌన్, జూన్ 12 : మండలంలోని మోరపల్లిలో పాఠశాలల పునఃప్రారంభం రోజున పోషకుల సమావేశంలో జిల్లా విద్యాధికారి కే రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తప్పనిసరిగా పోషకులు విద్యార్థులకు విద్య కోసం తగిన సహకారం అందించి విద్యాభివృద్ధికి పాటుపడి భవిష్యత్‌లో మంచి పౌరులుగా తయారు అయ్యేలా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్, టెక్స్ బుక్స్, నోట్ బుక్స్ కూడా అందజేశారు. అనంతరం కేజీబీవీలో భోజనం అందిస్తున్న నిర్వాహకులందరికీ మేడిపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మహేశ్, డాక్టర్ సుష్మా వారి సిబ్బంది రక్త నమూనాలు సేకరించి హెల్త్ చెకప్ చేశారు. జిల్లా విద్యాశాఖ కో-ఆర్డినేటర్లు సత్యనారాయణ, అనుపమ, కే మహేశ్, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనర్సయ్య, సీఆర్పీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యలో విప్లవాత్మక మార్పులు

జగిత్యాల టౌన్, జూన్ 12 : ప్రభుత్వ ఇంటర్ విద్యలో త్వరలో విప్లవాత్మక మార్పులను ప్రవేశపెట్టనున్నట్లు ఇంటర్ బోర్డ్ పరిశీలకుడు వెంకటేశ్వరరావు, ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ తెలిపారు. జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న అడ్మిషన్ ప్రక్రియను గురువారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ప్రతి జూనియర్ కళాశాల లోనూ జూనియర్ లెక్చరర్ల వారీగా అడ్మిషన్ల లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని పూర్తి చేయాలన్నారు. అనంతరం బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ప్రవేశాల కోసం రూపొందించిన ప్రచారకరపత్రాలను ఆవిష్కరించారు.

## ట్రాన్స్ ఫార్మర్ల దొంగకు మూడేండ్ల జైలు

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 12 : విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను దొంగతనం చేసిన దొంగకు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి నారాయణ గురువారం తీర్పునిచ్చారు. సీఎంఎస్ పోలీసులు తెలిపిన వివరాల పరకారం.. ఇబ్రహీంపట్నం మండలం సత్తక్కపెల్లి శివారులో గుర్తు తెలియని వ్యక్తులు 2021 అక్టోబర్ 26న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్‌వైరు, ఆయిల్‌ను చోరీ చేశారని ట్రాన్స్‌కో ఏఈ సుంక త్రిమూర్తి ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపగా, కాపర్‌వైరు, ఆయల్ ఎత్తుకెల్లింది ఒంగోలు జిల్లా సింగరాయకొండకు చెందిన పల్లిపాటి ఏసుదాసుగా తేలింది. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, 87 విద్యు త్ ట్రాన్స్ ఫార్మర్ల నుంచి కాపర్ వైరు, ఆయల్ చోరీ చేసినట్లుగా తేలడంతో సంబందిత ట్రాన్స్‌ఫార్మలకు చెందిన కాపర్ వైరు, ఆయల్‌ను స్వాధీనం చేసుకొని ఏసుదాసును అరెస్ట్ చేసి, కోర్టులో సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టగా, కేసు పూర్వాపరాలు పరిశీలించిన జడ్జి ట్రాన్స్ ఫార్మర్ల నుంచి కాపర్ వైరు, ఆయిల్‌ను దొంగతనం చేసినందుకు గాను నేరస్తుడు ఏసుదాసుకు మూడేళ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. శిక్ష పడడానికి కృషి చేసిన పీపీ మల్లేశం, ఎస్సై అనిల్, సీఎంఎస్ ఎస్సై శ్రీకాంత్, రంజిత్‌ను ఎస్పీ అభినందించారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

మేడిపల్లి/కొడిమ్యాల, జూన్ 12 : మండడలంలోని నా చుపల్లి గ్రామంలో వ్యవసాయాధికారులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి జగిత్యాల ప్రాతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం శాస్త్రవేత్త పద్మజా మాట్లాడుతూ, వానకాలంలో వేసుకోవాల్సిన వరి వంగడాలపై రైతులకు వివరించారు. యూరియా వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త స్వాతి, మండల వ్యవసాయాధికారి జ్యోతి, ఏఈఓ శ్రీలత ,రైతులు ఉన్నారు. మేడిపల్లి మండలంలోని వల్లంపెల్లి గ్రామంలో నిర్వహించారు. ఆరుతడి పంటలు సాగుచేయాలని రైతులకు సూచించారు.

### విద్యాబోధనకు దరఖాస్తుల ఆహ్వానం

కోరుట్ల రూరల్, జూన్ 12 : కల్లూరు గ్రామశివారులోని మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి గంటల ప్రాతిపాధికన విద్యా బోధన కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీకి సంబంధించిన ఖాళీలు తెలుగు-2, ఇంగ్లిష్-1, ఫిజిక్స్ 1, సివిక్స్-1 మొత్తం 5, వివిధ సబ్జెక్టులకు చెందిన అభ్యర్థులు సంబంధిత విభాగాల్లో పీజీతో పాటు బీఈడీ చేసి ఉండాలి. టీజీటీలో ఖాళీలు తెలుగు-1, హిందీ-2, ఇంగ్లిష్-1 గణి తం1, సోషల్-1 మొత్తం 6 వివిధ సబ్జెక్టులకు చెందిన అభ్యర్థులు సంబంధిత విభాగాల్లో టీజీటీ డిగ్రీ, బీఈడీ, టెట్ క్వాలీఫై అయి ఉండాలి. ఈ నెల 16న టీజీఎంఎస్ కండ్లపల్లి, జగిత్యాల రూరల్ మండలంలో జరిగే డెమోకు హాజరుకావాలన్నారు.

### విజయవంతం చేయాలి

కోరుట్ల, జూన్ 12: ఓబీసీల పోరు బాట పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని పద్మశాలీ కులోన్నతి సంఘ భవనంలో పుస్తకావిష్కరణ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ నెల 14న హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

### దరఖాస్తుల ఆహ్వానం

ఇబ్రహీంపట్నం, జూన్ 12 : ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్ లో గంటల ప్రాతిపాధికన విద్యా బోధన కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఇల్లెందుల ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మాథ్యస్-2, తెలుగు-1, ఇంగ్లిష్-2, జువాలజీ-1, కెమిస్ట్రీ-1, కామ ర్స్-1, సివిక్స్-1, హిందీ-2, మాథ్యస్స్-1(టిజీటీ), సైన్స్-1, సోషల్-01 మొత్తం 14 వివిధ క్యాటరీలకు చెందిన అభ్యర్తులు సంబంధిత విభాగాల్లో పీజీటీ, 50శాతం మార్కులతో పాటు బీఈడీ పూర్తి చేసి ఉండాలన్నారు. మరిన్ని వివరాల కోసం ప్రిన్సిపాల్ 766 1065 301, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత 898 5040725లను సంప్రదించాలన్నారు.

### గెస్ట్ లెక్చరర్ పోస్టులకు ..

కథలాపూర్, జూన్ 12 : మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ కోర్సును బోధించేందుకు గెస్ట్ లెక్చరర్లు దరఖాస్తులు చేసుకోవాలని ప్రత్యేకాధికారి లావణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ బోధించేందుకు ఎంఏ ఇంగ్లిష్‌తో పాటు బీఎడ్ పూర్తి చేసినవారు అర్హులన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 16వ తేదీలోగా కథలాపూర్ కేజీబీవీకి నేరుగా వచ్చి దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

## అట్టహాసంగా రవీంద్ర స్కూల్ ప్రారంభం

మెట్‌పల్లి, జూన్ 12: మెట్‌పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రవీంద్ర స్కూల్‌ను స్థానిక ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గురువారం ప్రారంభించారు. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు అనుగుణంగా పాఠశాల ఆవరణ ఆహ్లాదకరంగా ఉందని ఎమ్మెల్యే అభినందించారు. క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించి ఉత్తమ ఫలితాలు సాధించేదిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. మెట్‌పల్లి పట్టణ, పరిసర గ్రామాల నుంచి మొదటి సంవత్సరంలోనే అధిక అడ్మిషన్లు పొందడం జరిగిందని, ఈ నెల 16 నుంచి తరగతులను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుద్దాల రాజేశ్వర్‌గౌడ్ వివరించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువా సన్మానించారు. రవీంద్ర స్కూల్,కళాశాల చైర్మన్ సుద్దాల నారాయణగౌడ్, కరస్పాండెంట్ హారిక,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### అభివృద్ధి పనుల పరిశీలన

మల్యాల, జూన్ 12 : కొడిమ్యాల అటవీశాఖ రేంజ్ పరిధిలోని కొండగట్టు ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు పనులను ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులతో పలు విషయాలపై సూచనలు ఇచ్చారు. ఆమె వెంట బాసర జోన్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శర్వానంద్, జిల్లా అటవీశాఖాధికారి వరప్రసాద్, కొడిమ్యాల రేంజ్ అధికారి మోహినుద్దీన్, డిప్యూటీ అటవీరేంజ్ అధికారి మోనికా, ప్రవీణ్ తదితరులున్నారు.

### వన మహోత్సవానికి మొక్కలను సిద్ధం చేయాలి

పెగడపల్లి, జూన్ 12 : మండలంలో త్వరలో చేపట్టనున్న వన మహోత్సవానికి మొక్కలను సిద్ధం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్ పంచాయతీ సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని వెంగళాయిపేట వన నర్సరీని వారు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి కిరణ్‌బాబు, కారోబార్ మల్లయ్య, ఈజీఎస్ ఎఫ్ఏ పోచయ్య ఉన్నారు.

### వర్షాలు సంమృద్ధిగా కురువాలని పూజలు

సారంగపూర్, జూన్12: వర్షాలు సంమృద్ధిగా కురవాలని కోరుతూ గ్రామస్తులు, నాయకులు గురువారం మండలంలోని బట్టపల్లి గ్రామంలో భీమన్న దేవుడికి పత్ర్యేక పూజలు చేశారు. గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు డప్పుల చప్పుల్లతో భీమన్న దేవుని వద్దకు చేరుకుని మొక్కలు చెల్లించారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు బల్మూరి నారాయణ రావు, కోల సర్సింహారెడ్డి, అర్రె లక్ష్మి, ప్రేమానంధం, తిరుపెల్లి రాజయ్య, తిరుపెల్లి మల్లేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, జూన్ 12 : మండలంలోని ముత్యంపేటలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ముత్యంపేట గ్రామ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగిస్తున్న నేపథ్యంలో నేడు ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మల్యాల విద్యుత్‌శాఖ ఏఈ దయానంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

### జీవితంలో విద్య అత్యంత శక్తివంతమైనది

మేడిపల్లి, జూన్ 12 : విద్యార్థి జీవితంలో విద్య అనేది అత్యంత శక్తివంతమైనదని తల్లిదండ్రులు పిల్లల విద్యపై సమయం కేటాయించాలని డీఈవో రాము సూచించారు. గురువారం మేడిపల్లి మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మెగా పీటీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు ప్రతి నెల మూడవ శనివారం జరిగే పోషకుల సమావేశానికి తప్పకుండా హాజరై విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. అనంతరం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, యూనిఫామ్స్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు.

### విత్తన, ఎరువుల దుకాణాల తనిఖీ

మల్యాల, జూన్ 12 : మండల కేంద్రంలోని పలు విత్తన, ఎరువు, పురుగుల మందు దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి బాస్కర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలోని తాటిపల్లిలో శివరామకృష్ణ ఫర్టిలైజర్స్, మండల కేంద్రంలోని డీసీఎంఎస్ పాయింట్ దుకాణంతో పాటూ మరో దుకాణాన్ని తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విత్తనాలు రైతులకు విక్రయించేటప్పుడు తప్పనిసరిగా రశీదులను కంపెనీ వివరాలతో ఇవ్వాలన్నారు. మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్, ఏఈవో కారుణ్యకుమార్ తదితరులున్నారు.

### దరఖాస్తులు చేసుకోండి

కథలాపూర్, జూన్ 12 : కథలాపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో కంప్యూటర్ సైన్స్ కోర్సులో చేరడానికి ఆసక్తిగల విద్యార్థినులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రత్యేకాధికారి లావణ్య గురువారం తెలిపారు. ఫస్టియర్‌లో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పదో తరగతి పూర్తి చేసినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

### కిడ్నీబాధితుడికి ఆర్థికసాయం

మేడిపల్లి, జూన్ 12 : భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన మానాల వెంకటేశ్‌కు రెండు కిడ్నీలు చెడిపోవడంతో తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్న బాధితుడికి స్థానిక అలయన్స్‌క్లబ్ సభ్యులు గురువారం ఆర్థికసాయం అందించారు. వెంకటేశ్ ఇద్దరు చిన్నపిల్లలు ఉండడం ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో అలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ. 10 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ బండ్ల గజానందం, కటకం రాజేంద్రప్రసాద్, సురేందర్, శంకర్, రాజేందర్, అంకూష్, నరేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అర్హులందరికీ 'ఇందిరమ్మ ఇళ్లు'

మెట్‌పల్లి రూరల్, జూన్ 12: గ్రామంలోని అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని జగ్గసాగర్ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. గురువారం జగ్గసాగర్‌లో 13 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిడుగు తిరుపతిరెడ్డి, జవుడి రవీందర్, కోరం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### పోషకాహారంపై అవగాహన

జగిత్యాల రూరల్, జూన్ 12 : మండలంలోని మోరపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషకాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషన వాటిక పెరటి తోట పెంచడం ద్వారా రోజు వారీగా అం దించే ఆహారంలో పెస్టిసైడ్స్ వాడని పోషక విలువలతో కూ డిన ఆకు కూరలు, కూరగాయలు గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు అందిస్తారని సీడీపీవో మమత తెలిపారు. సూపర్ వైజర్ లావణ్య, అంగన్‌వాడీ టీచర్స్ పద్మారాణి, జమున, శైలజ, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు, తలుల్లు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు షురూ..

**ప్రభుత్వ పాఠశాలల్లో నూతన విద్యార్థులకు ఘన స్వాగతం**



పెగడపల్లి : జడ్పీ పాఠశాలలో కొత్త విద్యార్థులకు పూలు ఇస్తూ స్వాగతం పలుకున్న ఉపాధ్యాయులు

సారంగపూర్/కోరుట్ల రూరల్/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/కథలాపూర్/మారుతీనగర్/మల్యాల/పెగడపల్లి, జూన్ 12 : మండలంలో గురువారం నుంచి ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం కాగా, పలు పాఠశాలల్లో నూతనంగా చేరిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 6వ తరగతిలో నూతనంగా చేరిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం లలిత, ఉపాధ్యాయులు వారికి పూలు అందజేస్తూ, ఘనంగా పాఠశాలలోకి ఆహ్వానించారు. అలాగే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, ఒక జత యూనిఫాం అందజేసినట్లు ఎంఈవో సులోచన పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని ఆమె కోరారు. మల్యాల మండల కేంద్రంతో పాటూ మండలంలోని పలు గ్రామపంచాయితీల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు నుంచి తెరుచుకోవడంతో పండగ వాతావరణంలా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో మామిడి తోరణాలతో నూతన విద్యా సంవత్సరానికి విద్యార్థులను ఆహ్వానం పలుకడంతో పాటూ, టీచర్ మరియు పేరెంట్స్ మీటింగ్‌ను సైతం నిర్వహించారు. మారుతీనగర్ ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు హాజరైన విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పుస్తకాలను అందజేశారు. కథలాపూర్ మండలం సిరికొండ జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్‌బుక్కులు, పాఠ్యపుస్తకాలను ఎంఈవో లోకిని శ్రీనివాస్ అందజేశారు. మల్లాపూర్ మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ప్రారంభమయ్యా యి. దీంతో మండలంలోని మొగిలిపేట గ్రామంలో విద్యార్థులు ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఇబ్రహీంపట్నం బడీడు పిల్లలను ప్రభు త్వ పాఠశాలల్లోనే చదివించాలని జిల్లా సంక్షేమాధికారి బోనగిరి నరేశ్‌కుమార్ సూచించారు. మండలంలోని కోమటికోండాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో జరిగిన బడిబాట కార్యక్రమంలో ఆయన మా ట్లాడారు. అనంతరం విద్యార్థులకు యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు అందజేశారు. కోరుట్ల రూరల్ మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎంఈవో గంగుల నరేశం పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తువులను పంపిణీ చేశారు. ఐకేపీ ఏపీఎం శంకర్, కార్యదర్శి పృధ్వీ, నాయకులు గుగ్గిల్ల సురేశ్ గౌడ్ పాల్గొన్నారు. సారంగపూర్, భీర్‌పూర్ మండల కేంద్రాలతో పాటూ ఆయా గ్రామ పంచాయితీల పరిధిలో గల పలు ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలు, ప్రైవేట్ విద్యా సంస్థలు తెరుచుకున్నాయి. ఈ నెల 6 నుంచి 20 వరకు బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారులు తెలిపారు. ఎంపీడీవో గంగాధర్, మండల విద్యాధికారులు కిశోర్, నాగభూషణం, ఏపీఎం రాజయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాంచందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రాల రాజేంధర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**సరస్వతీ మాత విగ్రహ ఆవిష్కరణ**

సారంగపూర్, జూన్12: పెంబట్ల, కోనాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన సరస్వతీ మాత విగ్రహాన్ని అర్చకుల ఆధ్వర్యంలో పూజలు చేసి, ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. నాయకులు, పూర్వ విద్యార్థులు తదితరులున్నారు.